ప్రజాశక్తి

గురువారం 8 జూన్ 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణా తూర్పు కాల్వ హెడ్ రెగ్యులేటర్ వద్ద సాగునీటిని విడుదల చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, చిత్రంలో ఎంఎల్‌ఎలు విష్ణు, వెల్లంపల్లి, కలెక్టర్ డిల్లీరావు తదితరులు

కృష్ణా డెల్టాకు సాగునీరు విడుదల

మరమ్మతులకు నీళ్లు

- కాల్వల్లో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క, నాచు
- సాగునీరు విడుదల చేసిన మంత్రులు అంబటి, జోగి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

సాగునీటి సరఫరాలో కీలకమైన కాల్వల మరమ్మతులపై ప్రభుత్వం చెప్పిన మాటలకు, ఆచరణకు పొంతన లేకుండా పోయింది. ఇందుకోసమే దాళ్వాకు నీరు నిలిపేశామని చెప్పిన ప్రభుత్వం.. కనీస మరమ్మతులు చేయకుండానే కాల్వలకు నీటిని విడుదల చేయడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఖరీఫ్‌కు మూడు రోజులు ముందుగానే కష్ణా డెల్టాకు సాగునీరు విడుదల చేశారు. గత ఏడాది జూన్ 10వ తేదీన సాగునీరు విడుదలవ్వగా, ఈ సీజన్‌లో బుధవారం మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్ సాగునీరు విడుదల చేశారు. రబీలో కాల్వల మరమ్మతులు చేపడతామని, దాళ్వాకు సాగునీరు విడుదల చేయట్లేదని అప్పట్లో జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రకటించారు. కాల్వల మరమ్మతులు జరుగుతాయని రైతాంగం ఎంతో ఆశగా ఎదురుచూసింది. అయితే వారి ఆశలు నెరవేరక పోగా. ప్రతి ఏడాది వేసవిలో చేపట్టే నిర్వహణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ నేటికీ పూర్తి కాలేదు. జిల్లాలో మొత్తం 1.87 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగవుతున్నాయి. అత్యధికంగా 1.71 లక్షల హెక్టార్లలో వరి సాగవుతుందని అంచనా. వరి సాగుకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. అయితే సాగుకు అవసరమైన నీటిని సరఫరా చేసే కాల్వలు తూడు, గుర్రపుడెక్క, నాచు, చెత్తతో పూడిపోయి ఉన్నాయి. మరికొన్ని చోట్ల కాల్వ కట్టలు బలహీనంగా ఉన్నాయి. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోడంతో కాల్వల నిర్వహణ పనులు ప్రారంభం కాలేదు. దీంతో కాల్వల శివారు భూములకు ఎంత వరకు నీరు అందుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది. కష్ణా తూర్పు, కష్ణా సెంట్రల్, డ్రెయినేజ్, స్పెషల్ డివిజన్లలో మొత్తం రూ.29 కోట్లతో తూటుకాడ తొలగింపు పనులను నిర్వహించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా కేసీ, కేఈ డివిజన్లలో 135 పనులకు సంబంధించి జల వనరుల శాఖ టెండర్లు పిలిచింది.

ఏడాది పూడికతీత కాకుండా కాల్వల్లో తూటుకాడ తొలగింపునకు చర్యలు చేపట్టింది. పనుల టెండర్లకు కాంట్రాక్టర్లను ఆహ్వానించింది. ఈనెల 5వ తేదీ ప్రారంభమైన టెండర్ల ప్రక్రియ 13వ తేదీ వరకు కొనసాగునున్నది. అయితే ఈలోపే సాగునీరు విడుదల చేయడం గమనార్హం. ఏప్రిల్‌లో కాల్వలను మూసివేశారు. ఇప్పుడు మే ముగిసి జూన్ వచ్చింది. కొద్దిరోజుల్లో రుతుపవనాలు వచ్చి వర్షాలు ప్రారంభమవుతాయి. రెండు నెలలపాటు ఎటువంటి మరమ్మతులు చేయకుండా కాల్వలకు నీరు విడుదల చేయడం, హడావుడిగా తూటుకాడ తొలగింపునకు టెండర్లను పిలవడంపై రైతులు మండిపడుతున్నారు. కొన్నిచోట్ల కాల్వల్లో పేరుకుపోయిన తూటుకాడను రైతులే సొంతంగా తొలగించుకుంటున్నారు. గత ఏడాది మేలో టెండర్లు పిలిచినా పనులు జూన్ వరకు సాగాయి. ఈలోగా భారీ వర్షాలు కురిసి కాల్వలకు నీరు రావడంతో కాంట్రాక్టర్లు పైపై పనులు మాత్రమే చేశారు. తర్వాత రాజకీయ పరపతితో బిల్లులు చేయించుకున్నారు. ఈఏడాది డెల్టాలోని అన్ని ప్రధాన కాల్వలు, వాటికి అనుబంధంగా ఉన్న కాల్వల్లో పూడికతోపాటు తూటుకాడ భారీగా పేరుకుపోయింది. వ్యవసాయ, నీటిపారుదల శాఖలు ప్రతి ఏడాదీ నిధుల కోసం ప్రతిపాదనలు పంపడం, ప్రభుత్వం నుంచి ఆలస్యంగా ఆమోదం పొందడం, ఇంతలో నీటి విడుదల జరగడం, ఆ తరువాత పైపై పనులు చేయడం, కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం.. షరా మామూలైందనే ఆరోపణలు వస్తున్నాయి.

క్లస్టర్ విధానాన్ని ఎత్తివేసి

వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలి

నిరసనలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులు భర్తీ చేయాలని, క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యానిమల్ హస్బండరీ అసిస్టెంట్ (ఎహెచ్ఎ) ఆధ్వర్యంలో వెటర్నరీ అభ్యర్థులతో నగరంలోని రాష్ట్ర పశువర్ధక శాఖ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర పశువర్ధక శాఖ డైరెక్టర్ డాక్టర్ ఆర్. అమరేంద్ర కుమార్‌ఉ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బండరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చినప్పటికీ అధికారులు కొత్తగా క్లస్టర్ విధానాన్ని ప్రవేశపెట్టి 3 నుంచి 5 రైతు భరోసా కేంద్రాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి తదనగుణంగా రైతు భరోసా కేంద్రాలలో పోస్టులు మిగులుగా చూపే పయత్నం చేస్తున్నారని విమర్శించారు. దీని వల్ల రాష్ట్రంలో గత మూడు సంవత్సరాల నుండి డైరీ ఒకేషనల్, డిప్లమా చదివిన అభ్యర్థులు సుమారు 30 వేలకు మందిపైగా నష్టపోతున్నారు. సచివాలయం వ్యవస్థకు సంబంధించి మూడో నోటిఫికేషన్ వస్తుందని కోచింగ్ సెంటర్లకు వెళ్లి వేలకు వేలు ఖర్చు పెట్టి చాలా ఆశలతో ఎదురుచూస్తున్నారని అన్నారు. అయితే అధికారుల ప్రయత్నాలతో వెటర్నరీ అసిస్టెంట్ అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. వెంటనే రైతు భరోసా (మిగతా 6లో)

ధర్నా చేస్తున్న వెటర్నరీ అభ్యర్థులు

హజ్ యాత్రకు హాజీలు పయనం

ప్రజాశక్తి - విజయవాడ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు హాజీలు బయలుదేరాయి. మొదటి రోజు హాజీల బస్సు బుధవారం బయలుదేరింది. నంబూరులో సిరాజుల్ ఉలూం మదరసలో ఏర్పాటైన తాత్కాలిక హజ్ హౌస్ నుంచి ఈ ప్రత్యేక బస్సు గన్నవరం విమానాశ్రయానికి హాజీలతో వెళ్లింది. ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మండలి డిప్యూటీ చైర్మన్ జకియా ఖానం, స్టేట్ హజ్ కమిటీ చైర్మన్ బద్వేలు షేకు గౌసల్ ఆజామ్, ఉర్దూ అకాడమి చైర్మన్ హిరియల్ నదీం అహమ్మద్, ఎంఎల్‌ఎలు మొహమ్మద్ ముస్తాఫా, కిలారి రోశయ్య, మొహమ్మద్ నవాజ్ బాషా, ఎంఎల్‌సిలు ఇషాక్ బాషా, మొహమ్మద్ రూహుల్లా, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారులు డిఎస్.హబిబుల్లా , ముఫ్తి సయ్యద్ షా మొహమ్మద్ అలీ బోగదాది, హజ్ కమిటీ సభ్యులు వలియుల్లా, మన్సుర్ అహమ్మద్, పుంగనూరు ఖాదర్, ఇబాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రకు హాజీలతో బయలుదేరిన విమానానికి జెండా ఊపుతున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా తదితరులు

శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు డిమాండ్

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ : శ్మశాన వాటికల్లోనూ వ్యాపార దృక్పథమే తప్ప వాటిలో సదుపాయాల కల్పనను ప్రభుత్వం గాలికి వదిలేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు అన్నారు. విజయవాడ అజిత్ సింగ్‌నగర్ శ్మశాన వాటికలో మూడేళ్లుగా దహన సంస్కారాలకు ఆచ్ఛాదన లేని దుస్థితి నెలకొందన్నారు. షెడ్డు కూల్చి 9 నెలలు గడిచినా నిర్మాణ పనులు ఇంకా ప్రారంభంకాలేదన్నారు. శ్మశాన వాటికలో నిర్మాణ పనులు ప్రారంభించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అజిత్ సింగ్‌నగర్‌లోని వాంబే కాలనీ వద్ద ఉన్న హిందూ శ్మశాన వాటిక దుస్థితిని బాబురావుతోపాటు (మిగతా 6లో)

హిందూ శ్మశాన వాటికను పరిశీలిస్తున్న సిపిఎం నేత బాబూరావు తదితరులు

మాజీ ఎంఎల్‌సి, టిడిపి నేత వైవిబికి గుండెపోటు

ప్రజాశక్తి - ఉయ్యూరు

మాజీ ఎంఎల్‌సి, టిడిపి నేత వైవిబి రాజేంద్ర ప్రసాద్ బుధవారం అస్వస్థతకు గురయ్యారు. ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు విజయవాడలోని రమేశ్ ఆస్పత్రికి తరలించారు. ఆయన పరిస్థితి నిలకడగా ఉంది. అయితే ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. యాంజియోగ్రామ్ చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

ఫోన్లో చంద్రబాబు పరామర్శ

వైవిబిని టిడిపి అధినేత చంద్రబాబు ఫోన్‌లో పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఆయనకు సూచించారు. వైద్యులతోనూ మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-నందిగామ : మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేసి , మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 31 నుండి జూన్ 9వ తేదీ వరకు జరిగే రాష్ట్ర ప్రచార జాత బుధవారం నందిగామ మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకున్నది. ఈ సందర్భంగా నందిగామ పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పారిశుధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఎంప్లాయిస్ సమస్యలు వారం రోజుల్లో పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు దాటినా కూడా పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆప్కాస్ విధానం తీసుకొచ్చి పారిశుధ్య కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, కార్మికుల ఉద్యోగులుగా చూపిస్తూ సంక్షేమ పథకాల పూర్తిగా ఎత్తివేయటం హేయమైన చర్యని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఆప్కాస్ సిబ్బంది పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలని పాత పెన్షన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నూకరాజు రాష్ట్ర నాయకులు జీ లక్ష్మి, నాయుడు ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్సిహెచ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎ. కమల , నందిగామ సిఐటియు కార్యదర్శి కే గోపాల్, నందిగామ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సాల్కేట్ నరేష్, సైదా, మాణిక్యం, పిచ్చయ్య, గరికపాటి ప్రసాద్, రుతుమ, బేబీ, రాజరత్నం ,నతానీలు కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పారి శుధ్య కార్మికులను పర్మినెంట్ చేసి ఈఎస్ఐ కార్డ్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఐదు నెలల హెల్త్ అలవెన్స్, సిపి ఎస్ రద్దుచేసి పాత పెన్షన్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూని యన్(సిఐటి యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిరువూరు వచ్చి న సిఐటియు రాష్ట్ర ప్రచార జాతాకు నగర పంచాయతీ పారిశుధ్య కార్మికు లు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కార్యా లయం వద్ద ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తిరువూరు మున్సి పాలిటీలో గత ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న అదనపు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్య దర్శి నూకరాజు, రాష్ట్ర నాయకులు జీ లక్ష్మి, నాయుడు, సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సీహెచ్. శ్రీనివాసరావు, సిఐటియు మండల కార్యదర్శి బలగాని వెంకటేశ్వరావు, తిరువూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు చాపల మడుగు నాగరాజు, మోదుగు సురేష్, ఉపాధ్యక్షురాలు రమణ, సామ్రాజ్యం, శ్రీను, నరసింహారావు, నాగరాజు, ఇంజనీరింగ్ కార్మికులు ,మాచర్ల, కిషోర్, మోహన్ రావు, వాసు రవి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** రాష్ట్ర ప్రచార జాత బుధవారం జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల ఉద్దేశించి ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ఉమా మహేశ్వరరావు మాట్లాడారు. ఈ జాతాలో తెలంగాణ రాష్ట్ర సిఐటియు మరియు మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సి హెచ్ శ్రీనివాస్, సిఐటియు కార్యదర్శి కమల, మున్సిపల్ నాయకురాలు లక్ష్మి అప్పలనాయుడు, జగ్గయ్యపేట సిఐటియు కార్యదర్శి గౌస్ మియా, మున్సిపల్ నాయకురాలు ఎలకమ్మ, కార్మికులు ఈ జాతా సభలో పాల్గొన్నారు.

నందిగామలో...

తిరువూరులో...

జగ్గయ్యపేటలో...

ఫీల్డ్ అసిస్టెంట్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి-వీరులపాడు : మండలంలో కొనతాలపల్లి గ్రామంలో కష్ణవేణిపై వేధింపులు లను ఆపాలని, వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎన్సిహెచ్ శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గా కొనతాలపల్లి ఏరియాలో పనిచేస్తున్న కష్ణవేణిని గత సంవత్సరం కాలం నుండి రాజకీయ వేధింపులకు అధికార పార్టీ నాయకులు గురి చేయడం తగదన్నారు. కష్ణవేణి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం నుండి తొలగించాలని గ్రామంలో ఉన్న అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. కష్ణవేణి ని విధులకు రానీకుండా అడ్డుకుంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేకపోతే కార్మికులందరిని ఐక్యం చేసి ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చాట్ల రవి పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి నాయకులు

హనుమాయమ్మ హత్యకు నిరసనగా టిడిపి ధర్నా

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ప్రకాశం జిల్లా టంగుటూరి మండలం రావివారిపాలెంలో దళిత అంగన్వాడి టీచర్ హనుమాయమ్మను వైసీపీ నాయకులు ట్రాక్టర్ తో తొక్కించి చంపిన హంతకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వం దళితులపై దాడులను డాక్టర్ సుధాకర్ తో మొదలుకొని హనుమాయమ్మ వరకు దాడులు ప్రోత్సహిస్తూనే ఉందని ఆరోపించారు. హనుమయమ్మకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన దళిత పథకాలను అన్నిటినీ రద్దు చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని దళితలు గద్దేదించి తెలుగుదేశం పార్టీ ని గెలిపించి ప్రజాపాలన తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, విజయబాబు, వేణు గోపాల్‌రెడ్డి, బాలస్వామి, పరసా కిరణ్, చందా, సువర్ణ రాజు, చిన్న లాజర్,జగదీష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల, శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతోంది. ఈ శిబిరం బుధవారం తో 31వ రోజుకు చేరింది. ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ హైస్కూల్ తెలుగు పండిట్ షేక్ ఇస్మాయిల్ ఆహార భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆహార భద్రత అనేది ప్రభుత్వం, ఉత్పత్తి దారులు, వినియోగదారుల మధ్య భాగస్వామ్య భద్రత అన్నారు. మాస్టర్ నెమలి నవీన్ నానీ ,వైదేశి ఏసుదాసు ఇరువురు కలిసి విద్యార్థులకు డాన్స్ నేర్పించారు. ప్రత్యేక అవసరాలు పాఠశాల ఉపాధ్యాయులు ఎం.కనకారావు క్రాఫ్ట్ వర్క్ విద్యార్థులకు నేర్పించారు. కవి,డ్రాయింగ్ మాస్టర్ నీలం సర్వేశ్వర రావు విద్యార్థులకు డ్రాయింగ్ నేర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి అల్లూరు రామచంద్రుడు, బి.డి.సి. నిర్వహకుడు ఏ.పెరయ్య తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం :** మైలవరం శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఎలక్ట్రికల్ మోటార్ విని యోగం, ఉపయోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా విద్యార్థులచే స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రల పుస్తకాలు చదివించారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ సిబ్బంది సయ్యద్ అహ్మద్, రాజేంద్రప్రసాద్, రాంబాబు, పాల్గొన్నారు.

ధాన్యం డబ్బులు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి-ఏ కొండూరు : 20 21 సంవత్సరంలో ఏ కొండూరు మార్కెటింగ్ యాడ్ ద్వారా కొనుగోలు చేసిన దల్వ వడ్లకు రావలసిన 14 మంది రైతులకు సంబంధించిన 11 లక్షల రూపాయలను వెంటనే విడుదల చేయాలని బుధవారం ఏ కొండూరు లోని తహసిల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ కొండూరు మండల రైతు సంఘం కార్యదర్శి ఏ అమ్మిరెడ్డి మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అని చెప్పుకునే వైసిపి ప్రభుత్వానికి రైతులు డబ్బులు చెల్లించాలని విషయం తెలీయదా అని ప్రశ్నించారు. రైతులకు డబ్బులు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏ కొండూరు తండా పాత కొండూరు గ్రామాల్లోని కవులు రైతులు ప్రభుత్వం వద్ద నుండి రావలసిన బకాయిల కోసం రాజకీయ నాయకులు చుట్టు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు తిరుగుతున్నారని వారి గోడును అధికార పార్టీ నాయకులు గాని స్థానిక ఎమ్మెల్యే గాని వినిపించుకోవడంలేదని ఆరోపించారు. రైతులందరూ కౌలు రైతులేనని వీరు ఇప్పటివరకు కవులు కూడా చెల్లించలేదని పెట్టుబడులకు వడ్డీలకు తెచ్చిన డబ్బులు ఎలా తీర్చాలో తెలియక కన్నీరు మునీరుగా విలపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రావలసిన డబ్బులు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం వీరు డిప్యూటీ తాసిల్దార్ కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి వ్యవసాయ కార్మిక సంఘం పి ఆనందరావు తో పాటు రైతులు బీ శ్రీను కేస్య శీను తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న దృశ్యం

పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి నందిగామ : నందిగామ పట్టణంలో 1, 2 మరియు 6 వ వార్డులో 'గడపగడపకు -మన ప్రభుత్వం' నిధులు, సాధారణ నిధులు మరియు 15 ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న 10 అభివద్ధి పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. రూ.66.91 లక్షల అంచనా వ్యయంతో పలు వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టు ల నిర్మాణాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పట్టణంలో అభివద్ధి పరుగులు పెడుతుందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా మన్నారు. కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పట్టణ రూపురేఖలు మార్చుతున్నామని తెలిపారు. అందులో భాగంగానే పట్టణంలోని అనాసాగరం 1 వ వార్డులో రూ.9 లక్షల అంచనా వ్యయంతో సీసీ డ్రైనేజీల నిర్మాణాలకు, పట్టణంలోని 2 వ వార్డులో రూ.6.85 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మాణాలకు మరియు పాత బస్టాండ్ ప్రధాన కాలువపై ఫ్రీ కాస్ట్ స్లాబులు ఏర్పాటుకు, పట్టణంలోని 6 వ వార్డు చందమామ పేటలో రూ.51 లక్షల అంచనా వ్యయంతో సిసి రోడ్డు, సిసి డ్రైనేజ్, ఫ్రీ కాస్ట్ స్లాబ్ల్ నిర్మాణాలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్, కౌన్సిల్ సభ్యులు పాకాలపాటి కిరణ్, తానూరి రాము పాల్గొన్నారు.

పంట మార్పిడితో రైతులకు మేలు

ప్రజాశక్తి-మైలవరం : ఖరీఫ్‌కు ముందు విత్తన శుద్ధి,పచ్చిరొట్ట ఎరువులు,మట్టి నమూనాలు, వేసవి దుక్కుల ఆవశ్యకతను జిల్లా వనరుల కేంద్రం, జిల్లా శిక్షణ కో-ఆర్డినేటర్(డీడీఏ)టి.మాధావిలత రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని వెల్వడం-1 మరియమ్మ రైతు భరోసా కేంద్రంలో ఖరీఫ్ కు ముందు వ్యవసాయంపై రైతులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు.శిక్షణలో భాగంగా ఆమె మాట్లాడుతూ పంట మార్పిడి చేయాలని, తక్కువ నీటిని ఉపయోగించి అపరాలు,చిరు ధాన్యాలు వంటివి సాగుచేయాలని,ఎరువులకు డ్రిప్ పద్ధతి ద్వారా నీరు అందించడం వలన ఎరువుల నష్ట వివారణ తగ్గించవచ్చునని, ఔషధ మొక్కలైన వేప, తులసి, కరివేపాకు తదితరవి పెంచితే లాభసాటిగా ఉంటుందని అన్నారు. ఏడిఏ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తమ వద్దనున్న ఆధారాలతో రైతు భరోసా కేంద్రంలో తీసుకోవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏడి ఏ.మోనిషా, ఏఓ కె.సంధ్యారాణి, విఏఏ కె.సాయిశివరామకష్ణ, వ హెచ్ ఏ.జి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఫ్యాప్టో

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జి.ఓ. ఎం.ఎస్ నెం.117ను రద్దు చేయాలని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో బుధవారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయ పరిపాలన అధికారి కె.నెల్సన్ పాల్ బాబుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఏ ఉమమహేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ దశల వారి పోరాటాలకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో తొలుత జిల్లా కలక్టర్ లకు వినతి పత్రాలు ఇవ్వాలి అనే పిలుపులో భాగంగా ఈ రోజు అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.తర్వాత పాత తాలూకా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని , ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ,విద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమ కార్యాచరణ కొనసాగిస్తాం అని హెచ్చరించారు.ఫ్యాప్టో జిల్లా చైర్మన్ బి.లంకేశ్వ రావు మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను కించ పరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సెలవుల్లో కూడా ఆయన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రశ్నించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు ఇలా చేయడం ఒక విధంగా ఉపాధ్యాయులను కించపరచడం కాదా అన్నారు.ఆయన ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరోధించాలని డిమాండ్ చేశారు. యు టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జి.ఓ. ఎం.ఎస్ నెం.117ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రిన్సిపాల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సమయం సందర్భం లేకుండా పాటశాలల తనిఖీ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అలాగే రకరకాల యాప్ ల పేరుతో ఉపాధ్యాయుల చేత బోధనేతర పనుల చేయించాడాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తున్నా మన్నారు. విద్యా వ్యవస్థకు నష్టం చేసే ఉపాధ్యాయుల చేత బోధనేతర పనుల నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని డిమాండ్ చేశారు. అలాగే రెగ్యులర్ ప్రాతిపదికన ఉపాధ్యాయుల పదోన్నతులను ఇవ్వాలని ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎంతో కాలంగా బకాయిలు ఉన్న పిఆర్సి, ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని, చట్టబద్ధమైన 12వ పిఆర్సిని వెంటనే నియమించాలని. కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని వెంటనే రెగ్యులర్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు 11వ పిఆర్ సికి అనుగుణంగా పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. కనకరావు ఫ్యాప్టో జిల్లా నాయకులు పి అశోక్ కుమార్, శేషగిరి రావు, ఇ వి.రామారావు, వి.సాంబశివరావులు ఉన్నారు.

దాతల సహకారంతో శ్మశాన వాటిక అభివృద్ధి

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల గ్రామ పంచాయతీ పరిధిలోని క్రైస్తవ స్మశానంలో రోడ్ల అభివద్ధికి దాతల సహకారంతో చేస్తున్న పనులను బుధవారం ఘంటసాల గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ అయినపూడి భానుప్రకాష్ పరిశీలించారు. మాజీ ఉప సర్పంచ్ గొర్రెపాటి సురేష్, వేమూరి బాల ప్రసాద్. వర్షాకాలంలో అంత్యక్రియలు నిర్వహించుటకు ముళ్లకంపల వల్ల ఇబ్బందులు పడుతున్నట్లు ఉప సర్పంచ్ దృష్టికి తీసుకొని రాగా ఇటీవల పంచాయతీ నిధులతో జంటిల్ క్లియరెన్స్ చేయించారు. ప్రస్తుతం ఆంతర్గత రోడ్లు అభివద్ధికి దాతల సహకారంతో చేయుటకు మాజీ ఉప సర్పంచ్ గొర్రెపాటి సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న క్రైస్తవ సంఘాల సహకారంతో రోడ్లు అభివద్ధి చేస్తున్నారు.

వేసవి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-పెదపారుపూడి :వేసవి శిక్షణా తరగతులలో భాగంగా పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో బుధవారం గ్రంథపాల కురాలు యంవియస్ లక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విద్యార్థులు – మాకు నచ్చిన పుస్తకం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యా వాలంటీరు పిన్నమనేని మురళి హాజరై విద్యార్థులకు పుస్తక పఠనం గొప్పతనం గురించి తెలియజేస్తూ, ఇష్టమైన పుస్తకం చదివితే,ఎంత కష్టమైన పాఠ్యాంశం అయినా తేలికగా అవగతం అవుతుంది అని, విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, అప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తూ సమాజానికి గణనీయంగా ఉపయోగపడే పౌరులుగా ఎదగవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని పల్లెతుమ్మలపాలెం గ్రామ యువకులకు పదివేల రూపాయల విలువైన రెండు క్రికెట్ కిట్లను జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకష్ణ అందజేశారు. క్రీడల పట్ల నైపుణ్యం ఉన్న యువకులకు ప్రోత్సాహాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని పెంచుతూ ఆరోగ్యకరమైన జీవితానికి దోహద బాధపడతాయని తెలిపారు. క్రీడలపట్ల ఆసక్తి కలిగేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచి ఆట స్థలాలకు దగ్గరగా ఉంచితే పిల్లల ఎదుగుదల

ఆరోగ్యకరంగా ఉంటూ శారీరకంగా మానసికంగా దఢంగా ఉంటారని రామకష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు, జనసేన నాయకులు కొట్టే వెంకట్రావు,వాలిశెట్టి సత్యనారాయణ, తోట రాజేష్ పల్లె తుమ్మలపాలెం గ్రామ యువకులు విశ్వనాథపల్లిసిద్ధు, నాని,అశోక్, సాయి,మౌలేంద్ర, పరిశుద్ధబాబు తదితరులు పాల్గొన్నారు.

సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : మండల పరిధిలోని పుచ్చగడ్డలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. బుధవారం సాయంత్రం పుచ్చగడ్డ వచ్చిన ఆయన బాధితులతో మాట్లాడి ప్రమాద కారణాలు అడిగి తెలుసుకున్నారు. టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర వెంకటేశ్వరరావు, తెలుగుయువనేత అడుసుమిల్లి నాగమధులు అందించిన రూ.5వేల విలువైన బియ్యం, నిత్యావసర సరుకులను వెంకట్రామ్ బాధిత కుటుంబాలకు అందచేశారు. రెండు కుటుంబాలకు మండలి వెంకట్రామ్ దుస్తులు అందచేశారు. బాధిత

కుటుంబాలను ఆదుకునేందుకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, గోరిపర్తి సుబ్బారావు, బోలెం నాగమణి, డొక్కు నాగబాబు, బోలెం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన జిల్లా రిజిస్ట్రార్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా రిజిస్ట్రార్‌గా బాధ్యతలు చేపట్టిన పివివి దుర్గాప్రసాద్ బుధవారం జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ను కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే ఇటీవల బదిలీ పై వచ్చి బాధ్యతలు చేపట్టిన సర్వే డిపార్ట్మెంట్ ఏడి ఏ. గోపాలకష్ణ, జాయింట్ సబ్ రిజిస్టర్ కే జగన్ మోహన్ రావు, పెడన మున్సిపల్ కమిషనర్ బి మహేంద్ర లు కలక్టర్ ను కలసిన వారిలో ఉన్నారు.

దళితుల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి-మొవ్వ : దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ మోహన్‌రెడ్డి దళితుల పట్ల కక్షపూరితంగా ఎందుకు వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని కష్ణా జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షులు పెదపూడి ఆనంద్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత 4సంవత్సరాల కాలంలో ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో దళితులపై దాడులు పెరిగాయి తప్ప ఏ దళితవాడలో అభివద్ధి చేశారో, దళితులలో అర్హులైన ఏ పేదవానికి సంక్షేమ పథకాలు అందించారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. యస్.సి కార్పొరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందాలన్నా , యస్.సి యస్.టి సబ్ ప్లాన్ నిధులు ద్వారా దళితవాడల్లో అభివద్ధి జరగాలన్నా టిడిపి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక సీయోను వద్దాఆశ్రమం లో కే కొత్తపాలెం చెందిన రాఘవ 29వ పుట్టినరోజు సందర్భంగా చల్లపల్లి వద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన మిత్రులతో కలిసి కేక్ కట్ చేసి వద్ధులకు తినిపించారు.యువత ఈరోజుల్లో తమ పుట్టిన రోజులు ఫంక్షన్ హాల్ లో పబ్బుల్లో నిర్వహించుకునే తరుణంలో రాఘవ తన పుట్టినరోజు వద్ధాశ్రమంలో నిర్వ హించు కోవడం తన ఆనందాన్ని వద్ధులతో కలిసి పంచు కోవడంపై పలువురు సంఘ సేవకులు హర్షం వ్యక్తం చేశారు.

'బాలల పరిరక్షణ'పై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో నిడమానూరులోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ముఠా కార్మికులకు 'బాలల పరిరక్షణ' పై అవగాహనా కార్యక్రమాన్ని బుధవారం ప్రాంగణం లో నిర్వహించారు. నవజీవన్ బాల భవన్ పోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్‌బాబు మాట్లాడారు. ఆపదలో ఉన్న బాలలను పరిరక్షించుకోవాలన్నారు. బాలలను కొట్టడం, తిట్టడం మానసికంగా వేధిస్తే వారు మానసికంగా కుంగుబాటుకు గురౌతారన్నారు. బాలల పట్ల లైంగిక వేధింపులు లాంటి సంఘటనలు జరుగకుండా చూడాల న్నారు. బాల్య వివాహాన్ని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, సంరక్షకులకు కూడా శిక్ష పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్లు ఎఫ్.మమత, నిడమానూరు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజర్ నితిన్ పాల్, సూపర్ వైజర్ కె.సుబ్బారావు, ముఠా మేస్త్రీ కె.జోగేశ్వరరావు, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ముఠా కార్మికులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు జనసమీకరణ చేయాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల తొమ్మిదో తేదీన గుడివాడ పర్యటన సందర్భంగా జన సమీకరణకు వివిధ శాఖల అధికారులు సిద్ధం కావాలని ఎంపీడీవో తరపు శ్రీనివాస్ కోరారు. మండలంలోని కవుతరం, వడ్లమన్నాడు గ్రామాల్లోని సచివాలయంలో సమావేశాలను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గోపి, చిన్నగొన్నూరు సర్పంచ్ నాగు, వెలుగు సిసి కుంచె వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు ప్రవీణ్, డ్వాక్రా బుక్ కీపర్‌లు, వాలంటీర్స్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మేస్త్రిలతో సమావేశం ఏర్పాటు చేసి గుడివాడలో ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని కోరారు.

నిబంధనలు సడలించాలని వినతి

ప్రజాశక్తి – మొవ్వ : నిబంధనలు సడలించి కౌలు రైతులకు కౌలు కార్డుల మంజూరు చేయాలని ఎపి కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు వినతిపత్రం అందించారు. మొవ్వ మండలం అవిరిపూడి ఆర్ బి కే కేంద్రంలో విఎఎ అహ్మద్‌ను కలిసి సిసిఆర్సీ చట్టసవరణ ఆవశ్యకతను తెలిపారు. భూయజమాని ప్రమేయం లేకుండా కౌలు కార్డు మంజూరుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈమేరకు రూపొందించిన వినతిపత్రాన్ని సచివాలయ ,ఆర్బికె సిబ్బందికి అందించారు. ఏపి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, ఎం.వీరబాబు ,ఎం.శ్రీనివాసరావు, కె.జయకృష్ణ, వి.సాంబశివం, వెంకటప్పయ్య, జి.ప్రసాద్, ఎన్.శ్రీనివాస్, జె.భాస్కరరావు, వై.శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కక్షసాధింపులు తగదు : సౌమ్య

ప్రజాశక్తి –నందిగామ : వైసీపి నేతల దుశ్చర్యలకు తట్టుకోలేక పురుగుల మందు తాగి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న చందర్లపాడు మండలం కాంద్రపాడు గ్రామానికి చెందిన దండ అవినాష్‌రెడ్డిని స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య బుధవారం పరామర్శించారు. ప్రస్తుత తన ఆరోగ్య పరిస్థితులను అక్కడ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అవినాష్ రెడ్డికి, వారి కుటుంబానికి న్యాయం జరిగే వరకూ టిడిపి అండగా ఉంటుందన్నారు.

క్రమశిక్షణకు చిరునామా శ్రీరామకృష్ణ విద్యాసంస్థలు

ప్రజాశక్తి-నందిగామ

నందిగామకు మణిహారంగా శ్రీ రామకృష్ణ విద్యా సంస్థలు నిలుస్తున్నాయని శ్రీరామ కృష్ణ విద్యా సంస్థలు కరస్పాండెంట్ అంబడిపూడి జానకిదేవి, ప్రధానోపాధ్యాయులు దుర్గా భవాని, సెక్రటరి వివిఎల్ఎన్ పూర్ణేష్ పేర్కొన్నారు. ఎవి రాధాకృష్ణమూర్తి ఫౌండర్‌గా పాఠశాల ప్రారంభించి ఒక సమున్నతమైన సదుద్దేశ్యంతో క్రమ శిక్షణ, అంకిత భావం, పట్టుదలతో ఎవి రవి ప్రకాష్ మెమోరియల్ హైస్కూలును స్థాపించి ఎవిఆర్‌పిఎం లిటిల్ ఎంజిల్స్ ఇ టెక్నో స్కూలు, ఎవిఆర్‌పిఎం మెరిట్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీలను స్థాపించారని పేర్కొన్నారు. విద్యార్థులకు మంచి ఫలితాలు అందిస్తూ పదో తరగతి వరకే మార్కులు పరిమితం కాకుండా విలువలతో కూడిన విద్యను, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులను ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రెండు మూడు అవార్డులను నందిగామ మండలంలో

పూర్ణేష్

అర్జున్‌ను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయిని దుర్గాభవాని

సాధిస్తూ ఇంటర్మీడియట్, డిగ్రీ కూడా ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుంటున్నారని తెలిపారు. 2023 సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో పి.ఇషాంత్ అర్జున్ 588 మార్కులు సాధించి నందిగామ టౌన్ ఫస్టు సాధించాడని పేర్కొన్నారు. 36 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా స్వంతం చేసుకున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి కంప్యూటర్‌లో శిక్షణ, కరాటే, కూచిపూడి, భరత నాట్యం, సంగీతంలో శిక్షణనిస్తున్నట్లు తెలిపారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండల పరిధిలోని కొల్లికుళ్ళ గ్రామంలో రూ.21.37 లక్షల రూపాయలతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం ఆయన ప్రారంభించారు.

విద్యుత్ శాఖ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి సెక్షన్ నందు విద్యుత్‌శాఖ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మొత్తం 40 బృందాలుగా ఏర్పడి 2808 సర్వీసులు తనిఖీ చేయగా 222 కేసులు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. దీని తాలుకా రూ.6.10లక్షల అపరాధరుసుము విధించడం జరిగింది. విద్యుత్ వినియోగదారులు అధికలోడు ఏదైనా వాడుచున్న వారు ఉంటే వారు వెంటనే లో డును రెగ్యులరైజ్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎడిఈ బి నవీన్‌కుమార్. కొండపల్లి ఎఈ సుబ్బారావు, ఇబ్రహీంపట్నం ఎడిఈ కెవై కొండలరావు, ఈఈ జిబి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సరుకులు అందజేత

ప్రజాశక్తి-గంపలగూడెం: తోటమూలకు చెందిన శిరసాని ప్రభుదాసు ఇటీవల జరిగిన బైక్ ప్రమాదంలో మోకాలుకు తీవ్ర గాయమైంది. కుటుంబాన్ని పోషించుకునే యజమాని మంచాన ఉండటంతో కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిరది. దీనితో మండల యూత్ నాయకులు కొంగల వినాయకరావు నెల రోజులకు సరిపడా సరుకులను బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో రూ.6 లక్షల రూపాయిల వ్యయంతో నిర్మించబోతున్న రోడ్ల పనులను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఆకులవారి వీధి మార్కేండేయ బజార్, అయ్యప్పస్వామి గుడి వద్ద నిర్మిస్తున్న రోడ్లకు శంఖుస్థాపన చేసినట్లు తెలిపారు. అక్కడి ప్రజలు చాలా కాలం నుండి రోడ్డు లేక ఇబ్బంది పడుచున్నట్లుగా మా దృష్టికి తీసుకురాగా రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరించి పట్టణంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడానికి శ్రీకారం చూడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వర రావు, కౌన్సిలర్లు సంగేపు బుజ్జి, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతా రాణి, వైఎస్సార్సీపీ నాయకులు తన్నీరు నాగేంద్ర, శ్రీనివాస్, మునిసి శివ పాల్గొన్నారు.

ధనుంజయకు సన్మానం

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ ఉపఖజానా కార్యాలయం లో గత 8 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ధనుంజయ బదిలీపై వెళ్లిన సందర్భంగా బుధవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు సన్మానించారు. సంఘ అధ్యక్షులు వెచ్చ ఉమామహేశ్వర గుప్తా , కార్యదర్శి కెవిఎస్ ప్రసాదు, సభ్యులు కష్ట ప్రసాదు, మల్లికార్జున రావు, ధర్మారావు, మౌలా సాహెబ్, సుదర్శనం పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండలం కంచల గ్రామంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాను మరియు మట్టి తవ్వకాలను ఆపాలని నందిగామ మండల టిడిపి ప్రెసిడెంట్ వీరంకి వీరాస్వామిన డిమాండ్ చేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా కంచల గ్రామం లో ఇసుకను ప్రొక్లిన్ ద్వారా లారీలకు లోడ్ చేసి పక్క రాష్ట్రానికి అక్రమంగా రవాణా చేస్తున్నారని బుధవారం నందిగామ ఆర్డీవో రవీంద్రరావు కు కంచల గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరాస్వామిన మాట్లాడుతూ గత కొంతకాలంగా కంచెలలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, ప్రభుత్వ అనుమతులు లేకుండా, ప్రభుత్వం ఇచ్చిన రీచ్ లలో కంచెల ఇసుక రిచ్ లేదని,అయిన కంచెల గ్రామ పరిధిలో పెద్ద,పెద్ద ప్రొక్లిన్ పెట్టి లారీలకు లోడ్ చేసి ప్రక్క రాష్ట్ర నికి తరలిస్తున్నారని పేర్కొన్నారు. తమ గ్రామనికి అనుకోని 20 అడుగులు లోతు పెట్టి ఇసుక తవ్వతున్నారని, ఈ తవ్వకాలు వలన కంచెల గ్రామం వరద ముంపునుకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామిరెడ్డి సుబ్బారావు, రామిరెడ్డి శ్రీనివాసరావు, మాదల సురేశ్‌బాబు, చనమల వెంకట్రావు, తాడవనేని హరి, మహేష్, పెరన్న నరసింహారావు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి-విజయవాడ: ఒడిశా రైలు ప్రమాదంలో మృతిచెందిన వారికి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రైల్వే స్టేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రైల్వేస్టేషన్ పార్సిల్ ఆఫీస్ గేటు వద్ద నుండి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ఒడిశా రైల్వే ప్రమాదం చాలా విచారకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, రైల్వేస్టేషన్లు ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర అధ్యక్ష, కార్యదర్శులు కె.దుర్గారావు, ఎం.హనుమంతరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె.దుర్గావలి, తూర్పు సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బి.రూబెన్‌కుమార్, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎ.నాగబ్రహ్మం, డి.కోటయ్య, నాయకులు ఎ.వి రెడ్డి, ఆర్.సుబ్బారాజు, డి.రాజారత్నం (చిన్ని), పి.తిరుపతయ్య, జె.సూర్యనారాయణ, బి.వెంకటేశ్వరరావు, జి.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు కొండపల్లిలో చేపమందు పంపిణీ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఉబ్బసం, దగ్గు, శ్వాసకోశ వ్యాధిగ్రస్తులకు ఈ నెల 9వ తేదీ శుక్రవారం కొండపల్లిలోని ఆరుపంపుల సెంటర్‌లో మునసబు ఇంటి ఉచితంగా చేపమందును పంపిణీ చేయనున్నట్లు హాజీ హాకీం మహమ్మద్ యూసఫ్ అలీ కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. గత 25 సంవత్సరాల నుండి యూసఫ్ అలి జ్ఞాపకార్థంగా చేపమందును ప్రతి సంవత్సరం ఉచితంగా ఇస్తున్నామని మహమ్మద్ మసూద్ అలీజిన్నా, మహ్మద్ ఆలీలు ఒక ప్రకటనలో తెలిపారు. చేప మందు కోసం వచ్చే వారు ప్రాణం ఉన్న బురదమట్ట చేప పిల్లను, కొరమేను చేపపిల్ల తెచ్చుకోవాలని సూచించారు.

పార్కు పనుల పరిశీలన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న పార్కు పనులను ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను బుధవారం పరిశీలించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మాణం అవుతున్న ఈ పార్క్ పనుల అభివృద్ధి పట్ల ఆయన సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ రవికుమార్‌లను అభినందించారు. మేజర్ గ్రామ పంచాయతీలో ఈ పార్క్ నిర్మాణం ఒక తలమానికమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గూడపాటి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ బాడిశ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-భవానీపురం

విద్యాధరపురం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఫుట్‌పాత్‌పై ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు చింత శ్యామలాదేవి 30వ డివిజన్ సచివాలయం నందు డబ్ల్యుఐఎస్ఎస్‌గా విధులు నిర్వహిస్తుంటుంది. విధుల్లో భాగంగా ఏరియా సర్వే నేపథ్యంలో బుధవారం నడుచుకుంటూ వస్తుండగా సుమారు సాయంత్రం 3.45 గంటల సమయంలో హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర గల ఫుట్‌పాత్ పక్కన సుమారు 50-60 సంవత్సరాల వయస్సు కలిగిన మగ వ్యక్తి చనిపోయి పడివున్నాడు. అతను ఆ ఏరియాలో తరచు భిక్షాటన చేస్తూ ఉంటాడు. సచివాలయ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం ఎస్ఐ అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచినట్లు పోలీసులు తెలిపారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-విజయవాడ

ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు ఆరేపల్లి దేవయ్య కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 లక్షల నగదు చెక్కును బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ కాంతి రాణా టాటా అందజేశారు. విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా మరణించినా, ఉద్యోగ విరమణ చేసినా వారు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా చేయడానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనం నుండి ఆర్థిక సాయం అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఆర్ఐ శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు ఏర్పాటు

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు మండలం, రోలుపడి గ్రామ దళితుల శ్మశానవాటికలో బుధవారం పంచాయతీ ఆధ్వర్యంలో చేతి పంపు నిర్మాణం చేపట్టినట్ల సర్పంచ్ మళ్లపా టి కాంతమ్మ తెలిపారు. శ్మశానవాటిక లో దహన సంస్కారాలు చేసుకునే వారికి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, చేతి పంపు నిర్మించా లని దళిత కాలనీ ప్రజల కోరిక మేరకు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బండి సుజాత, ముష్టికుంట్ల సొసైటీ అధ్యక్షులు బండి రవి, నాయ కులు ముండ్లపాటి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో సాగునీరందిస్తాం : ఉదయభాను

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: రానున్న వ్యవసాయ సీజన్ ను దృష్టిలో ఉంచుకొని రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తామని ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని బలుసుపాడు గ్రామంలోని కాచవరం చానల్ సప్లై కాలువకు పూడికతీత పనులను బుధవారం ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ 15.35 లక్షల రూపాయలతో కాచవరం కాలువ పూడికతీత పనులు చేపట్టామన్నారు. రైతులకు సాగునీటి విషయంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం సాగునీటి సరఫరా లో రైతులను అనేక విధాలుగా ఇబ్బందులు గురిచేసిందని నేడు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పంట కాలువల ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందులో భాగంగానే మునేరు ఛానల్ అభివృద్ధికి 4.20 లక్షల రూపాయలు, పెనుగంచిప్రోలు బ్రాంచ్ కెనాల్ 2.74 లక్షల రూపాయలు, రెబ్బవరం బ్రాంచ్ కెనాల్ 1.58 లక్షలు రూపాయలు, జగ్గయ్యపేటలోని ఎర్రకాలువ వేపల కాలువ అభివృద్ధికి 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మండల శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు సూర్య ప్రకాష్ రావు, లక్ష్మీ త్రివేణి నాయుడు, మీగడవెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షులు చాలమల శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మాతంగి వెంకటేశ్వర్లు, ఏఎంసి మాజీ మార్కెట్ చైర్మన్ కొండయ్య, పార్టీ నాయకులు వీరభద్రం, దర్శనాల కమలేష్, బెడదాం సత్యనారాయణ, బజార్ సాయి, డి ఈ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు మెడికల్ కళాశాల పనులు పూర్తి

రాష్ట్ర వైద్య, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ వైస్‌చైర్మన్ డి.మురళీధర్‌రెడ్డి ఆదేశం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

మెడికల్ కళాశాల పనులను ఈనెలాఖరుకల్లా పూర్తిచేయాలని రాష్ట్ర వైద్య, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి కోరారు. కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని)లతో కలిసి బుధవారం స్థానిక మెడికల్ కళాశాల భవన నిర్మాణాల ప్రగతి, నిర్మాణాలు పూర్తయిన భవనాల్లో సౌకర్యాల కల్పన వంటి అంశాలను ఆయన పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్, అధికారులతో మురళీధర్‌రెడ్డి సమీక్షించారు. మెడికల్ కళాశాలలో ఈ ఏడాది అడ్మిషన్లు ప్రారంభించటానికి హాస్టల్, ల్యాబ్స్ భవనాల నిర్మాణం షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి సరఫరా కోసం రూ.8.8 కోట్లు మంజూరు చేశామన్నారు. ఈ పనులు వెంటనే చేపట్టేలా టెండర్ పక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. 150 మంది విద్యార్థులకు హాస్టల్ వసతికి నిర్మిస్తున్న భవనాల్లో వసతి సౌకర్యాలతో పాటు తాగునీటి సౌకర్యం కల్పించటానికి సంపు పాయింట్ నుండి పైప్ లైన్ కనెక్షన్లు వంటి పనులు పూర్తి చేయాలన్నారు. హౌస్ కీపింగ్ సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరా పనులు, ఇంటర్నెట్ సౌకర్యం, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆడియో వీడియో సిస్టం ఏర్పాటు పనులు, అంబులెన్స్‌లు, ల్యాబ్స్‌లో పరికరాలు ఏర్పాటు, ఏసీ సౌకర్యం పనులపై గురించి అడిగి తెలుసుకున్నారు. మైక్రోబయాలజీ వంటి నాలుగు విభాగాలకు నాలుగు లేబరేటరీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శానిటేషన్, సెక్యూరిటీ ఏర్పాటు

పేర్ని నానితో మాట్లాడుతున్న మురళీధర్‌రెడ్డి

చేయాలని పెస్ట్ కంట్రోల్ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల పార్కింగ్ సంబంధించి పక్కాగా పై కప్పుతో ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలం లోగా డ్రైనేజీ నిర్మాణ పనులు, అప్రోచ్ రోడ్లు అప్రోచ్ రోడ్లు పూర్తి చేయాలని అన్నారు హాస్టల్లో వద్ద ల్యాబ్స్ వద్ద తాగునీటి సరఫరాకు అవసరమైనన్ని వాటర్ డిస్పెన్సర్లు, ప్యూరిఫైయర్లు ఏర్పాటు చేయాలని ఎండి సూచించారు. హాస్టల్లో ఫర్నిచర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని విండోలకు మస్కిటో నెట్లు, హ్యాంగర్స్ ఏర్పాటు చేయాలనీ, వైద్య పరికరాలు కళాశాలకు పంపామని, అవి తీసుకుని స్టాక్ ఎంట్రీలు పక్కాగా నమోదు చేయడంతో పాటు స్టోర్ ఇన్చార్జ్ లను ఏర్పాటు చేయాలన్నారు. జూలై నుండి ఇన్స్టాలేషన్ పనులు మొదలు పెట్టాలన్నారు. వచ్చేవారం ముఖ్యమంత్రి సమీక్షిస్తారని విలువగా పనులన్నీ కొలిక్కి రావాలన్నారు. ప్రిన్సిపాల్ ,వైస్ ప్రిన్సిపాల్ ఇక్కడకు వచ్చి కార్యకలాపాలు ప్రారంభించాలని సూచించారు గర్ల్స్ హాస్టల్ కాంపౌండ్ వాల్ పూర్తి చేయాలని అన్నారు అడ్మిషన్లు ముందు పిల్లలు వారి తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి వసతులు చూసుకుంటారని, వారిలో సానుకూల దక్పథం కలిగేలా పనులన్నీ సకాలంలో పూర్తిచేసి ఇతర కళాశాలలకు మోడల్ గా తీర్చిదిద్దాలని ఎండి సూచించారు. కేవలం ప్రధాన భవనాలు నిర్మాణం పూర్తి చేస్తే అంతా అయిపోయినట్లు కాదని, వసతుల కల్పన ముఖ్యమని గుర్తుంచుకోవాలన్నారు. స్థానిక సర్వజన ఆసుపత్రి లో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. ఆసుపత్రిలో రెండు లిఫ్టులు మరమ్మత్తులు అవసరమని, కాన్ఫరెన్స్ హాల్ అవసరమైన మరమ్మత్తులు, డ్రైనేజీ నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉందని ఆసుపత్రి సూపరెంట్ తెలుపగా, అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపాలనీ సూపర్నెంట్ ను ఆదేశించారు. రెండు బస్సులు ఏర్పాటు చేయాలని తెలుపగా వాటి కొనుగోలుకు చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ వైద్య సేవల మౌలిక వసతుల అభివద్ధి సంస్థ సూపర్నెంట్ ఇంజనీర్ బలరాం రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి రవీంద్రబాబు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ఆశాలత, మేఘ ప్రతినిధులు కష్ణారెడ్డి, జగదీష్ పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి-ఉయ్యూరు

వేసవి సెలవుల్లో విద్యార్థులు సెల్‌ఫోన్లకు పరిమితం కాకుండా గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని రిసోర్స్ పర్సన్ ఎన్.పవన్ కుమార్ సూచించారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న

వేసవి విజ్ఞాన శిభిరంలో ఆయన పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చిన్న నాటి నుంచి సెల్‌ఫోన్లు చూసేందుకు పిల్లలు ఎక్కువగా మక్కువ చూపుతున్నారన్నారు. దీనివల్ల పలు అనర్థాలున్నాయన్నారు. తల్లితండ్రులు కూడా వారి పిల్లలను సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచాలన్నారు. సెల్‌ఫోన్లు చూడటం వల్ల చిన్న నాటి నుంచి నేత్ర సంబంద సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. గృహాల్లో వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పించారు. అంతకు ముందు పుస్తకాల్లో కథలు చదివించి వాటిలో నీతిని తెలిపారు. బీడీసీ సోని, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ఉయ్యూరు : ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో అంగన్వాడీ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు జరిగాయి. అంగన్వాడీ టీచర్ 4, మిని అంగన్ వాడీ టీచర్ ఒకటి, హెల్పర్ 13 పోస్టులకు ఆర్డీవో కార్యాలయంలో బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఆర్డీవో

నారాయణ రెడ్డి, ఐసిడీఎస్ అధికారుల బృందం ఇంటర్వ్యూలు నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఉన్న ఖాళీ ఈపోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా 60 మంది వరకు హాజరయ్యారు.

రేపు సహకార ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-గన్నవరం

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీలపై గల అంతర్గత సమస్యల పరిష్కారానికిగాను అప్కాబ్ విజయవాడ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేస్తున్నట్లు ఆ సంఘం జిల్లా నాయకులు నండూరి శ్రీనివాసరావు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వేతన సవరణ 01.04.2014 నుండి జరగాల్సివుందని పేర్కొన్నారు. ఇంత వరకు అమలుకు నోచుకోలేదని తెలిపారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగులకు వేతన సవరణ ప్రత్యేక కమిటీ ద్వారా ఏ విధంగా చేస్తున్నారో అదే విధంగా అమలు చేయాలని కోరారు.

మాట్లాడుతున్న కొడాలి నాని, చిత్రంలో పేర్ని నాని, ఎమ్మెల్యే వంశీ

సిఎం పర్యటనకు విస్తృత ఏర్పాట్లు : కొడాలి

ప్రజాశక్తి-గన్నవరం

ఈనెల తొమ్మిదో తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పర్యటించనున్న సందర్భంగా ఏర్పాట్లు పెద్దఎత్తున చేస్తున్నామని మాజీ మంత్రులు గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), పేర్ని వెంకట్రామయ్య (నాని), గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తెలిపారు. గన్నవరంలోని నియోజకవర్గ వైసిపి కార్యాలయానికి బుధవారం వచ్చారు. ఈ సందర్భంగా గన్నవరం ఎమ్మెల్యే వంశీమోహన్‌తో కొడాలి నాని, పేర్ని నానిలు కొద్దిసేపు ముచ్చడించారు. గుడివాడలో జరగనున్న సీఎం పర్యటన ఏర్పాట్లను ఉదయం పరిశీలించారు. విజయవాడ వెళ్తూ మార్గంలో గన్నవరంలో ఆగారు. వంశీతో కలిసి అక్కడ తేనేటి విందు స్వీకరించారు. కొద్దిసేపు సిఎం పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. కాసేపటి తర్వాత విజయవాడ వెళ్లారు. కొడాలి నానితో ఫొటోలు దిగేందుకు యువకులు ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ టిడ్కో గృహాలను ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 9వ తేదీన రానున్నారన్నారు. సిఎం పాల్గొనే బహిరంగ సభను విజయవంతం చేయటానికి పెద్దఎత్తున కృషిచేస్తున్నామన్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకుని వచ్చే ప్రజలకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా అందరూ సమన్వయంతో, పూర్తి బాధ్యతతో అన్ని ఏర్పాట్లు సజావుగా చేసి విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించామన్నారు. గుడివాడ ప్రాంతంలో ఒకే చోట 8912 టిడ్కో గృహాల కాలనీ ఏర్పాటయ్యిందన్నారు. 30 వేల మందికి గృహవసతి అందబోతోందన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడంతో ముఖ్యమంత్రికి గుడివాడ ప్రజానీకం జీవితాంతం గుర్తుండి పోతారన్నారు. టిడ్కో గృహాలు చూడముచ్చటగా ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడ్డాయన్నారు. డాక్టర్ వంశీమోహన్ మాట్లాడుతూ సిఎం సభ విజయవంతానికి తనవంతుగా కృషిచేస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కోమటి శ్రీరామమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల

పమిడిముక్కల మండలం కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధి ముసలనాయకునిపాలెం గ్రామంలో ఆ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు కీర్తిశేషులు కోమటి శ్రీరామమూర్తి సంస్మరణ కార్యక్రమం బుధవారం జరిగింది. అనారోగ్యంతో ఆయన

కోమటి శ్రీరామమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య మాట్లాడుతూ కోమటి శ్రీరామమూర్తి పమిడిముక్కల మండలంలోనే మంచితనానికి మారుపేరుగా నిలిచారన్నారు. ఆయన రాజకీయ జీవితంలో ఎన్నో మంచి పనులు చేశారన్నారు. గ్రామ అభివృద్ధిలో ఆయన ఇతోధికంగా భాగస్వాములయ్యారన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామంలో పూర్తిస్థాయిలో పారదర్శకంగా తనవంతుగా అందేలా కృషిచేశారన్నారు. కోమటి శ్రీరామమూర్తి మృతి వైసిపికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన సామాజిక సేవలు, పార్టీ కోసం చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మారపాక మహేశ్వరరావు, శొంఠి వెంకటేశ్వరావు, దేవరపల్లి చంద్రశేఖర్, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, రత్నాకర్, పాతూరు చంద్రపాల్, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలంలోని అంబేద్కర్ సెంటర్‌లో కీర్తిశేషులు కాగిత వెంకటరావు జ్ఞాపకార్థం మజ్జిగ పంపిణీని పెడన నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కాగిత కృష్ణప్రసాద్, టిడిపి బంటుమిల్లి మండల అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు ప్రారంభించారు. కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వేసవికాలంలో మజ్జిగ పంపిణీ ద్వారా పాదచారులకు ఎంతగానో మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొల్లా వెంకన్న, టిఎన్‌టియుసి కార్య నిర్వాహక కార్యదర్శి ధన శ్రీరామమూర్తి, పార్లమెంటు వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు ఇల్లూరి లీలా కృష్ణ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొర్రా కాశీ, లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, చిన్నతుమ్మిడి సర్పంచి చలం, బంటుమిల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి నూరు, పార్లమెంటు మైనార్టీ నాయకులు అక్బర్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కొండ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కరుణా జ్యోతి, మహిళా నాయకురాలు జరీనా, ఎస్‌సి విభాగం నాయకులు సుధాకర్, నాని, నియోజకవర్గ నాయకులు సన్నాల ప్రసాద్, నియోజవర్గ ఎస్సీ సెల్ నాయకులు భూపతి రమేష్, యాదవ సంఘం నాయకులు జొన్నలగడ్డ కొండ, మల్లంపూడి సర్పంచ్ రేవు శ్రీనివాస్, కృత్తివెన్ను మండల ప్రధాన కార్యదర్శి రత్తయ్య పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీని ప్రారంభిస్తున్న కాగిత కృష్ణప్రసాద్

రిటైనింగ్ వాల్ బ్యూటిఫికేషన్ పార్కు పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : కృష్ణానది రిటైనింగ్ వాల్ వెంబడి సుందరంగా, ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వర డీపీ స్టేషన్ వరకు 1.5 కిలోమీటరు పొడవున సుమారు రూ.7 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ బ్యూటిఫికేషన్ పార్కును నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధువారం పరిశీలించారు. ట్రీ కెనాఫీ, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, రోడ్లు, బేస్మెంట్ పనులను పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం రాఘవయ్య పార్కు, వంగవీటి మోహన రంగా విగ్రహం దగ్గర నుండి నగరంలో ఉన్న ప్రధాన కాల్వలను పరిశీలించి దిగువన నివాసం ఉంటున్న లక్షలాది మంది ప్రజలకు తాగునీరు అందించేలా కృషి చేయాలని, కాల్వల్లో చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు, బందరు కాల్వల్లో ఐదువేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించినట్లు చెప్పారు. ప్రజలు ప్లాస్టిక్ నివారణకు సహకరించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి

పలువురు సిపిఎం నేతలు బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వేలాదిమంది నివసిస్తున్న అజిత్ సింగ్‌నగర్, పాయకాపురం తదితర కాలనీల్లో మరణించిన వారి అంత్యక్రియల కోసం ఏర్పాటు చేసిన పైపుల రోడ్డు శ్మశాన వాటికను పాలకులు అధ్వాన్న స్థితిలోకి నెట్టారని అన్నారు. మూడేళ్లుగా దహన సంస్కారాలు చేసే ప్లాట్‌ఫారాలు, వినియోగించే రేకుల షెడ్డు పూర్తిగా దెబ్బతిని కూలిపోయే స్థితిలో ఉండేవన్నారు. గత సంవత్సరం అక్టోబర్‌లో సూర్యలంక బీచ్‌లో మతి చెందిన శాంతి నగర్ విద్యార్థుల దహన సంస్కారాలకు ఇబ్బంది పడాల్సి వచ్చిందని, వర్షంలో తీవ్రమైన ఆటంకాలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. వర్షంలో పెట్రోలు, కిరసనాయులు, పంచదార వినియోగించినా రెండు గంటలపాటు దహన సంస్కారాలు సాగాయని అన్నారు. వర్షాకాలంలో మృతదేహాలకు అంత్యక్రియలు జరపాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తోందన్నారు. మూడేళ్లుగా శాసనసభ్యులు మల్లాది విష్ణు, నగరపాలక సంస్థ, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. ఈ శ్మశానాన్ని అభివృద్ధి చేయాలని కోరుతూ సిపిఎం, ప్రజా సంఘాలు గత సంవత్సరం ఆందోళన నిర్వహించాయని, అయితే ఆందోళనకారులపై ఎంఎల్ఎ విష్ణు దుర్మార్గంగా కేసులు పెట్టించారని విమర్శించారు. శ్మశానంలో ఉన్న రేకుల షెడ్డును గత సంవత్సరం అక్టోబర్‌లో తొలగించారని, కొత్తగా స్లాబుతో సహా నిర్మాణాలు చేపడతామని హడావిడి చేసి సామాగ్రి తెప్పించారని, అయితే దాని అభివద్ధిని మాత్రం విస్మరించారని అన్నారు. దీంతో కటిక నేలపైనే దహన సంస్కారాలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. ఎండకు, వర్షాలకు ఆచ్ఛాదన లేదన్నారు. అలాగే క్రైస్తవ శ్మశాన వాటికలో వర్షం వస్తే నీటి ఊట వచ్చి ఖననం చేయడానికి అవకాశం ఉండడంలేదన్నారు. అంత్యక్రియలు, ఇతర కార్యక్రమాలకు కనీస సౌకర్యాలు లేవన్నారు. ఎటువంటి నిర్మాణాలూ చేపట్టలేదన్నారు. శ్మశాన వాటికలో దహనానికి రూ.5,500, ఖననానికి రూ.4,500 చెల్లించాలని నగరపాలక సంస్థ రేట్లు పెట్టి మరీ వసూలు చేస్తోందన్నారు. తక్షణమే దహన సంస్కారాలకు వీలుగా నిర్మాణాలు చేపట్టాలని, లేకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కె.దుర్గారావు, టి.ప్రవీణ్, సిహెచ్.శ్రీనివాస్, పీర్ సాహెబ్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలి

కేంద్రాలపై క్లస్టర్ విధానంపై ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దుచేసి ఖాళీగా ఉన్న 4,765 అనిమల్ హస్బండరీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై.రాము, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కష్ణ, ఎన్.నాగేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ నిరుద్యోగ అభ్యర్థులు కె.శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, జి.నాగమణి, ఎన్.రమాదేవి, ఎం.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ నోటీసు

కలెక్టర్ డిల్లీరావు హెచ్చరిక

ప్రజాశక్తి - విజయవాడ : గృహ నిర్మాణాల్లో పత్యేక అధికారులు, ఎంపిడివోలు....లబ్ధిదారులను చైతన్యవంతులను చేయడంతోపాటు కాంట్రాక్టర్లతో ప్రతిరోజూ పనులను పర్యవేక్షణ చేసి జూలై నెలాఖరునాటికి లక్ష్యాలను పూర్తి చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. జిల్లాలో జగనన్న గహ నిర్మాణాలు, నాడు - నేడు పనుల ప్రగతి, స్పందన అర్జీల పరిష్కారంపై నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం ఆయన సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జగనన్న కాలనీల్లోని గహ నిర్మాణాల పనులు పూర్తిచేయడంలో కొండపల్లి, ఇబ్రహీంపట్నం లే అవుట్ల పనులు పురోగతి అసంతప్తిగా ఉందన్నారు. వీటిపై ఎంపిడివోలు, ప్రత్యేక అధికారులు రోజువారీ పర్యవేక్షణ చేసి నిర్లక్ష్యం వహించిన వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వాలన్నారు. గుత్తేదారుల పనితీరుపై ప్రత్యేక పర్యవేక్షణ చేసినప్పుడే పనులు వేగవంతం అవుతాయన్నారు. జిల్లాలో 15,591 గహ నిర్మాణాలు లక్ష్యం కాగా, ఇప్పటికే 11,924 పూర్తయ్యాయని మిగిలిన 3,667 నిర్మాణాలను జూలై నెలాఖరు నాటికీ పూర్తిచేయాలని అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గహ నిర్మాణాల పనులు వేగవంతం చేయాలన్నారు. సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ల నుండి మండలవారీ పనుల ప్రగతిపై కలెక్టర్ ఆరా తీశారు. నగరపాలక సంస్థ పరిధిలో తూర్పు, పశ్చిమ, సెంట్రల్ నియోజకవర్గాల లబ్ధిదారులకు కేటాయించిన గహ నిర్మాణాలకు సంబంధించి వివిధ దశల పురోగతిని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీనివాసరావు, హౌసింగ్ పీడీ రజిని కుమారి, ఇఇ రవికాంత్, ఐసిడిఎస్ పీడీ జి.ఉమాదేవి, గ్రామ, వార్డు సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ కొడాలి అనురాధ, జిల్లా మున్సిపల్ కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

విఎంసి నూతన భవన నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం అధికారులతో కలిసి నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా భవన నిర్మాణ స్థితిగతులను, అక్కడ అందుబాటులో గల మౌలిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్ట్ వరకు గ్రౌండ్, ఫస్ట్‌ఫ్లోర్ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విఎంసి ప్రధాన కార్యాలయ ఆవరణలో పారిశుధ్య నిర్వహణ పరిస్థితిని పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ పట్ల అసంతప్తి వ్యక్తం చేస్తూ ప్రజారోగ్య శాఖఅధికారులను హెచ్చరించారు. ప్రతి రోజూ ఉదయం క్షేత్ర స్థాయిలో విఎంసి ప్రధాన కార్యాలయ ఆవరణలో పారిశుధ్య నిర్వహణ తీరును పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, ఎస్ఇ నరసింహమూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరీముల్లా, ఏడిహెచ్ శ్రీనివాసు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లాలో మున్సిపల్ జాతా

పెనమలూరు : మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర జాతా బుధవారం ఉదయం మచిలీపట్నం నుండి బయలుదేరి పెడన, గుడివాడ, ఉయ్యూరు మీదగా వైఎస్ఆర్ తాడిగడపకు చేరుకుంది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, కృష్ణాజిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం మాట్లాడారు. ఈనెల 8వ తేదీ సాయంత్రం 5 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగే ముగింపు సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, నాయకులు ఎస్‌కె.మస్తాన్‌వలి, సరళ, తాడిగడప పట్టణ కార్యదర్శి రెడ్డయ్య, డేవిడ్‌రాజు, మునియా.

జోజి మేరీ, పి.సత్యనారాయణ, డి సింహాచలం, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సెల్‌ప్లాంట్లో వేగంగా అభివృద్ధి పనులు

విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్

అభివద్ధి చెందుతున్న సింగ్‌నగర్ ఎక్సెల్ ప్లాంట్‌ను బుధువారం నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పరిశీలించారు. ప్లాంట్లో జరుగుతున్న పనుల వివరాలను అడిగితెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ప్లాంట్ ఆవరణలో ఉన్న ట్రీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, టౌన్ ప్లానింగ్ సెక్షన్ స్క్రాప్, స్క్రాప్ ష్లేసింగ్ యూనిట్, ఆఫీసు బిల్డింగ్, మాట్రెస్స్ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్, సిఅండ్‌డి వేస్ట్ రీసైక్లింగ్ యూనిట్, వెహికల్ పార్కింగ్ వంటి ప్రదేశాలను పరిశీలించారు. అలాగే ఎక్సెల్ ప్లాంట్‌కు రోజుకు ఎంత చెత్త వస్తుందో కంప్యూటర్ రూమ్‌లోని సిస్టమ్‌లో తనిఖీ చేశారు. చెత్త వేయింగ్ (వే బ్రిడ్జి) పని తీరును పరిశీలించారు. వాటర్ ఫౌంటెన్ పని తీరును పరిశీలించి ప్లాంట్ ఆవరణలో జరుగుతున్న పనులను త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ప్రతి రోజు 250 క్లాప్ ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరిస్తూ తడి చెత్తను 5 ఆన్ సైట్ కంపోస్ట్ ప్లాంట్‌ల ద్వారా 6 వర్మీకంపోస్ట్‌ల ద్వారా ఎరువుగా తయారు చేస్తున్నారని, పొడి చెత్తను జిందాల్ ప్లాంట్‌కు పవర్ తయారీ నిమిత్తం పంపుతున్నామని కమిషనర్ వివరించారు. ఈ పర్యటనలో ఎస్ఇ నరసింహ మూర్తి, ఏడిహెచ్.శ్రీనివాసు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అవనిగడ్డ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఇ.పి. నెం. 6/2023 ఇన్ ఓ.యస్.నెం. 146/2016

బిట్వీన్:
వీరంకి అమర్‌బాబు ... పిటీషనర్ / డిహెచ్ఆర్
మరియు
నీలా వెంకటేశ్వరరావు (డైడ్) అండ్ ఇతరులు
... రెస్పాండెంట్స్/ జెడిఆర్స్

2వ రెస్పాండెంట్ : నీలా ధనలక్ష్మి W/o వెంకటేశ్వరరావు, హిందూ, 55 సం॥లు, R/o కొత్తమాజేరు, చల్లపల్లి మండలం.
3వ రెస్పాండెంట్ : నీలా శిరీష D/o వెంకటేశ్వరరావు, హిందూ, 33 సం॥లు, R/o కొత్తమాజేరు, చల్లపల్లి మండలం
4వ రెస్పాండెంట్ : నీలా ధరనిజ D/o వెంకటేశ్వరరావు, హిందూ, 30 సం॥లు, R/o కొత్త మాజేరు, చల్లపల్లి మండలం
5వ రెస్పాండెంట్ : నీలా భాను ప్రియాంక D/o వెంకటేశ్వరరావు, హిందూ, 30 సం॥లు, R/o కొత్త మాజేరు, చల్లపల్లి మండలం.

పై నెంబరు కేసులో మీకు నోటీసులు అమలు నిమిత్తం శ్రీ కోర్టువారు ది. 28-6-2023వ తేదీన ఉత్తర్వులు జారీ చేసియున్నారు. పై నెంబరు కేసులో మీకు ఏ విధమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు ది. 28-6-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లాయరుగారి ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేనియెడల మీ పరోక్షమున విచారించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

వాయిదాతేది: 28-6-2023

ఇట్లు
వగ్వాల రవీంద్ర,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్: 9441519758

దస్తావేజులు పోయినవి

మా క్లయింటు అయిన అవనిగడ్డ మండలం, అవనిగడ్డ గ్రామ కాపురస్తుడు బొప్పన వెంకటాద్రి గారి కుమారుడు వెంకట నరశింహారావు అను వారు వారికి చెందిన ఆస్తి దస్తావేజు డాక్యుమెంట్ నెం. 1360/2001. తేది:30-4-2021 అవనిగడ్డ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా చెందిన ఒరిజినల్ దస్తావేజు జిరాక్స్ తీయించుకునే నిమిత్తం అవనిగడ్డలోని జిరాక్స్ సెంటర్‌కు తన సైకిల్ ద్వారా వెళ్ళే క్రమంలో మార్గమధ్యంలో పోయినవి. అవి దొరికిన వారు ఈ క్రింది నెంబర్‌కుగాని, అడ్రసుకు గాని తెలియజేసి ఇవ్వగలరు. అలా కాకుండా సదరు దస్తావేజుపై ఎలాంటి లీగల్ చర్యలు జరిపినా అవి చెల్లనేరవని యిందుమూలముగా తెలియజేయుచున్నాము.

నరహరిశెట్టి ఈశ్వరరావు,
M.A. (Eng), B.Com, B.L.,
న్యాయవాది
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు,
అవనిగడ్డ - 521121
సెల్ : 98480 96220

అవనిగడ్డ
తేది: 7-6-2023

పసుపు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల

అవనిగడ్డ నియోజకవర్గ స్థాయిలో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన పసుపు కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కోరారు. కొడాలిలోని ఘంటసాల మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఆయన బుధవారం ప్రారంభించి మాట్లాడారు. పసుపు రైతులు ఇబ్బంది పడకుండా అవనిగడ్డ నియోజకవర్గస్థాయిలో పసుపు కొనుగోలు కేంద్రాన్ని ఘంటసాల మండలం కొడాలిలోని ఘంటసాల మార్కెట్ యార్డులో ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపు పంటకు రూ.6850 మద్దతు ధర ఇస్తోందన్నారు. నియోజకవర్గ స్థాయిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్కెఫెడ్ డిఎం బి.మురళీకిషోర్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో ఘంటసాల మండలం 25 ఎకరాలు, చల్లపల్లి మండలంలో 223 ఎకరాలు, మోపిదేవి మండలంలో 218 ఎకరాలు, అవనిగడ్డ మండలంలో 16 ఎకరాలు, నాగాయలంక మండలంలో 1.55 ఎకరాలు చొప్పున పసుపు పంట ఉందన్నారు. గరిష్టంగా రైతు నుంచి 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేస్తామని, ఆయా రైతులు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఈ-క్రాఫ్ చేయించి శాంపిళ్లు తీసుకొస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మంచి క్వాలిటీ ఉన్న పసుపు పంటను కొనుగోలు చేస్తామన్నారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనుగోళ్లు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యులు తుమ్మల మురళీకృష్ణ, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, కృష్ణాజిల్లా అగ్రికల్చరల్ అడ్వైజరీ బోర్డు చైర్‌పర్సన్ జె.రాఘవరావు, కొడాలి, కొత్తపల్లి, ఘంటసాల పిఏసీఎస్ చైర్పర్సన్లు తాతినేని వెంకట కృష్ణారావు, పరుచూరి రామకృష్ణ, వేమూరి రత్న శేఖర్, అగ్రికల్చరల్ అడ్వయిజరీ బోర్డు అవనిగడ్డ నియోజకవర్గ సభ్యులు గోగినేని పెరుమాళ్ళు, వైసీపీ నేతలు సిద్ధినేని రాంప్రసాద్, పడమట వీరకుమార్, ఆకురాతి భాస్కరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.మురళీకృష్ణ, విఏఏ వెంకట లక్ష్మి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమేష్‌బాబు

ఇంటి వద్దకే వైద్యం

ఘంటసాల : గ్రామీణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ (ఏఈఎంఎస్), వైద్య శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 104 సంచార వైద్య శిబిరానికి రాలేని వారి ఇండ్లకే ప్రభుత్వ వైద్యాధికారి సిబ్బంది వెళ్లి వైద్యం అందించడమే ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాం (ఎఫ్ డిపి) లక్ష్యమని అరబిందో కంపెనీ ప్రతినిధి, 104 మచిలీపట్నం డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ కాలారి శ్రీనివాస పెరుమాళ్ళు అన్నారు. బందరు డివిజన్ ఘంటసాల మండలం లంకపల్లి గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌లో బుధవారం 104 సంచార వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల 104 డిఎం సిహెచ్ శ్రీనివాస్ ఆదేశాలతో బందరు డివిజన్ ఓఈ సందర్శించారు. వైద్యాధికారిణి యూ నిఖిత ప్రసాద్ తో ఓఈ మాట్లాడి ఫ్యామిలీ డాక్టర్ పోగ్రాంలో భాగంగా హోం విజిట్స్ సంఖ్యను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ సెంటర్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

ఘంటసాల : ఆచార్య ఎన్‌జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో వరి ఎంటియు 1061 ఫౌండేషన్ విత్తనం అందుబాటులో ఉందని కెవికె పోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత బుధవారం తెలిపారు. ఆసక్తి గల రైతులు కెవికెను సంప్రదించాలని పేర్కొన్నారు. విత్తనాల కోసం 25 కేజీల బస్తా రూ.875 చెల్లించి కొనుగోలు చేసుకోవాలని కోరారు.

వేగంగా పనులు జరిగేలా చూడాలి

ఉంగుటూరు : మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా చూడాలని అధికార యంత్రాంగానికి ఎంపిపి సరోజిని, ఎంపిడిఓ జి.ఎస్.వి.శేషగిరిరావు కోరారు. ఉంగుటూరు మండల పరిషత్ నిధులతో వివిధ గ్రామాల్లో అంగన్ వాడీ కేంద్రంలో మరమ్మత్తు, తాగునీరు, మరుగుదొడ్లు ,వంట గది అభివృద్ధి పనులను బుధవారం వారు పరిశీలించారు. ఎంపిపి మాట్లాడుతూ వెన్నూతల గ్రామంలో అంగన్ వాడీ భవనం అభివృద్ధికి రూ.2 లక్షలు, అత్కూరులో అంగన్వాడీ భవనం మరమ్మతులు అంచనా రూ.1.20 లక్షలు, పొట్టిపాడు గ్రామం ఆనందపురంలో అంగన్వాడీ భవనం మరమ్మత్తులు రూ.లక్ష, పెద అవుటపల్లి గ్రామంలోని అంగన్వాడీ భవనం అభివృద్ధి పనులు అంచనా రూ.1.50 లక్షలు, గారపాడులో అంగన్వాడీ భవనం -1 మరమ్మతులు అంచనా రూ.80వేలు, అంగన్ వాడి భవనం -2 మరమ్మతులు అంచనా రూ.80 వేలు మొత్తం అంచనా విలువ రూ.7.30 లక్షలతో పనులు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.వెంకట రామ్మోహనరావు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బీమా పరిహారాన్ని అందించాలని వినతి

అవనిగడ్డ : చేపల వేట చేస్తూ ప్రమాదవశాత్తు సముద్రంలో పడి మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు వైఎస్ఆర్ బీమా పరిహారం తక్షణమే అందించాలని ఎపి సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అవనిగడ్డలోని ప్రాంతీయ మత్స్య అభివృద్ధి కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. నాగాయలంక మండల పరిధిలోని సొర్లగొంది, నాలి, జింకపాలెం గుల్లలమోద, సంగమేశ్వరం గ్రామాలకు చెందిన ఏడుగురు మత్స్యకారులు సముద్రంలో పడి మరణించారన్నారు.

'భవిష్యత్తుకు గ్యారంటీ'పై ప్రజల్లో ఆసక్తి : కొల్లు

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్

మహానాడు వేదికగా రాబోయే ఎన్నికలే లక్ష్యంగా నారా చంద్రబాబు నాయుడు మహిళలు, రైతులు, యువత భవిష్యత్తుపై ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రచారాన్ని టిడిపి ఆధ్వర్యంలో సుల్తానగరం నుండి 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో బుధవారం ప్రారంభించారు.

మాట్లాడుతున్న కొల్లు రవీంద్ర

తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర నాయకత్వంలో ఈ యాత్ర జరిగింది. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ రాక్షస పాలనలో ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు తమ ఓటుతో ఈ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తామని ప్రజలు తెలుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వనరాజు, రాయణ శివ, దాస్, కొనకళ్ల బల్లయ్య, మాజీ ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, గోపు సత్యనారాయణ, లంకే నారాయణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాషా, తలారి సోమశేఖర్, మాజీ హౌసింగ్ డైరెక్టర్ మరకాని పరబ్రహ్మం, క్లస్టర్ ఇంఛార్జ్ లంకే శేష గిరి, మహిళా పార్లమెంట్ అధికార ప్రతినిధి పాలపర్తి పద్మజ, నియోజక వర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు నీరజ, పట్టణ మహిళా అధ్యక్షురాలు వసంత, అంగన్వాడీ రాష్ట్ర నాయకురాలు వాలిసెట్టి హైమవతి, మైనార్టీ అధ్యక్షులు ఫిరోజ్, కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర రజక సాధికార సభ్యులు ఊకంటి రాంబాబు, మాజీ కార్పొరేటర్ కాసాని భాగ్యారావు, 50వ డివిజన్ ఇంఛార్జి పడమట నాగరాజు, పామర్తి లక్ష్మణ్, నాగుల్ మీరా, బసవయ్య, కరెడ్ల సుశీల, నాగమల్లేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహ నిర్బంధంలో ఉంచడం అమానుషం : టిడిపి

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ నియోజకవర్గానికి మంత్రులు, వైసిపి నాయకులు వస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులను గృహనిర్బంధం చేయడం అమానుషమని ఆ పార్టీ నాయకులు విమర్శించారు. బుధవారం పార్టీ కార్యాలయం

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మోపిదేవి వస్తున్నందున కోడూరు మండల టిడిపి నాయకుల ఇళ్లకు వెళ్లి పోలీసు వారు వివరాలు తెలుసుకొని వెళ్లడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రిని అడ్డుకుంటే కేసులు పెడతామని బెదిరించడం ప్రభుత్వం అణిచివేత చర్యలకు నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరదాల చాటున వెళ్లడం కొన్ని వేల మంది సెక్యూరిటీతో కార్యక్రమాలు చేయడం అలవాటైపోయిందన్నారు. గతంలో మంత్రి పెద్దిరెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చలేదనీ, వారం రోజుల్లో అవనిగడ్డ-కోడూరు రహదారి నిర్మిస్తామని ప్రకటించినా ఆచరణలో మర్చిపోయారన్నారు. మంగళవారం ఉదయం నుంచి అవనిగడ్డ-మోపిదేవి సెంటర్లలో ప్రయాణికులను కూడా ఆపి వివరాలు అడిగి పంపించడం సరైన పద్ధతి కాదన్నారు. మంత్రిని కలవనివ్వకుండా పోలీసు అధికారులు చేసిన పనికి ఒక సమస్య మరుగున పడిపోతుంది తప్ప వారికి ఏమాత్రం ప్రయోజనం జరగదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఘంటసాల రాజామోహనరావు, చెన్ను గాంధీ, యలవర్తి చిన్న తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం

ఎపి వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లి కృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్

ఎంతో కాలంగా ఇబ్బందులతో క్రమబద్ధీకరణ కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీపి కబురు చెప్పినందుకు వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లి కృష్ణ ధన్యవాదాలు తెలిపారు. బుధవారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ (ఏపివివిపిలో) స్వయం ప్రతిపత్తి చట్టాన్ని రద్దు పరుస్తూ, ఇప్పుడున్న కమిషనర్ ఏపివివిపిను డైరెక్టర్, సెకండరీ హెల్త్ సర్వీసెస్సుగా మారుస్తూ తీర్మానం చేసినందుకు సిఎం జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వశాఖ గుర్తింపు అభినందనీయం

ఎపివివిపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్రలో ఏదైతే చెప్పారో అదే చేశారని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి కె.సురేష్ కుమార్ తెలిపారు. వైద్య విద్యాశాఖ, వైద్య, ఆరోగ్య శాఖలలా వైద్య విధాన పరిషత్‌ను ఒక ప్రభుత్వ శాఖగా మార్చుతూ తీసుకున్న నిర్ణయం అభినందనీయమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తును ఒక ప్రభుత్వ శాఖగా గుర్తిస్తూ స్వతంత్ర ప్రతిపత్తి చట్టాన్ని రద్దు చేయటం, ఉద్యోగులందరికీ 010 పద్దుతో జీతాలు చెల్లించేందుకు క్యాబినెట్ సమావేశంలో ఆమోదించటం హర్షనీయమని పేర్కొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలో విద్యుత్ వినియోగదారులు గృహాలు, వాణిజ్య సముదాయాలపై విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

వివరాలు వెల్లడిస్తున్న విజిలెన్స్ అధికారులు

ఈ సందర్భంగా అక్రమ విద్యుత్తు వినియోగదారుల నుండి రూ.3.44 లక్షలు జరిమానాగా విధించారు. విజిలెన్స్ ఇఇకె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 32 మంది అధికారులు బృందాలుగా ఏర్పడి 2319 గృహ సర్వీసులు, 125 వాణిజ్య సముదాయాల సర్వీసులు తనిఖీ చేశారు. వాటిలో 131 సర్వీసులకు అదనపులోడు 172 కెవి మొత్తానికి రూ.3.44 లక్షలు జరిమానా విధించారు. విద్యుత్ చౌర్యం సామాజిక నేరమనీ, అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే సెల్ : 944 08 123 62,9440812363,8331014951 తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ డిఇఇ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు, చల్లపల్లి డిఇఇ శివ నాగేశ్వరరావు అవనిగడ్డ ఎఇ ఎం.వెంకటేశ్వరరావు, ఉయ్యూరు డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు లైన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

3 నుండి లా విద్యార్థులకు పరీక్షలు

మచిలీపట్నం రూరల్ : విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని విద్యా సంవత్సరం వృథా కాకుండా జులై 3 నుండి లా విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లుగా కృష్ణా యూనివర్శిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ వై. ఏ. మారుతి ప్రకటించారు. ఈ మేరకు యూనివర్శిటీ వెబ్ సైట్‌లో మంగళవారం పోస్టు పెట్టినందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల తొమ్మిదో తేదీ నుంచి పరీక్ష ఫీజులు చెల్లించడానికి అవకాశం కల్పిస్తూ, రూ.200 అదనపు రుసుంతో 22లోపు, రూ.1, 000 అదనపు రుసుంతో 24 వరకూ పరీక్ష ఫీజులు చెల్లించుకోవచ్చునన్నారు.

పాఠశాలలకు చేరని జగనన్న విద్యాకానుకలు

ప్రజాశక్తి-నందిగామ: జగనన్న విద్యాకానుకబడులు తెరిచే నాటికి విద్యార్థులకు అందజేసేందుకు కసరత్తులు చేస్తున్నామని అధికారులు చెప్పుతున్నా బూట్లు, సాక్సులు ఇంకా స్టాకు పాయింట్లకు చేరలేదు. మండల స్థాయి స్టాకు పాయింట్లకు జగనన్న విద్యా కానుక కిట్లు చేర్చారు. వీటిని సిఆర్‌పిలు, ఎంఆర్‌సి సిబ్బంది కిట్లుగా విభజన చేస్తున్నారు. కొద్ది రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో సామాగ్రితో కిట్లురాకపోవడం, నాడు-నేడు పనుల్లో జాప్యం చోటు చేసుకోవటం, కుట్టుకూలీ భారం తల్లిదండ్రులపై పడటం ఇబ్బందికరంగా మారింది. నందిగామ మండలంలో 61 ఎంపిపి, యూపి,జడ్‌పి ఉన్నతపాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో ఒకటి నుండి పదో తరగతి వరకు 6685 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కో విద్యార్థికి బడులు తెరిచే నాటికి మూడు జతల డ్రస్సులు, రాత, పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బూట్లు, సాక్సులు, బెల్టులు, డిక్షనరీలు ఇవ్వాలి. గత విద్యా సంవత్సరం ఇచ్చిన స్కూలు బ్యాగులు విద్యార్థులకు సరిపడక దుకాణాల్లో కొనుగోలు చేయాల్సి వచ్చింది. ఇచ్చిన

బ్యాగులు చిరిగి విద్యార్థులకు అసౌకర్యంగా మారాయి. పెద్ద తరగతులకు చిన్న బ్యాగులు ఇచ్చారు. ఈసారి తరగతుల వారీగా సరైన బ్యాగులు ఇచ్చేలా చర్యలు తీసుకువాలని విద్యార్థులు కోరుతున్నారు.

ఒక్కో విద్యార్థికి మూడు జతల దుస్తులకు సరిపోను వస్త్రాలను అందజేస్తారు. గతంలో వేసవి సెలవుల్లో ముందుగా వస్త్రాన్ని అందిస్తే బడుగులు తెరిచే నాటికి దుస్తులు కుట్టించుకునే వారు. ఈసారి బడులు తెరిచాక ఇవ్వడం వల్ల ఏకరూప దుస్తులు ధరించటానికి జాప్యం ఏర్పడుతుంది. మరో పక్క నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాలలో విద్యా కానుక స్టాకు పాయింట్లు పెట్టడం వల్ల నాడు-నేడు పనులు జాప్యం అవుతున్నాయి. నెహ్రూనగర్ పాఠశాలలో రూ.12 లక్షల వ్యయంతో తరగతి గదుల్లో పాలిష్ బండ్ల ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణం చేశారు. నెహ్రూనగర్ పాఠశాలలో స్టాకు పాయింటు పెట్టడం వల్ల నాడు-నేడు పనులకు జాప్యం ఏర్పడుతుంది.

బడులు తెరిచే నాటికి కిట్లు : ఎంఇఓ బాలాజీ

జూన్ 12న బడులు తెరిచే నాటికి జగనన్న విద్యా కానుక కిట్లను ఆయా పాఠశాలలకు అందజేస్తామని నందిగామ ఎంఇఓ బాలాజీ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మండల స్టాకు పాయింట్లకు వచ్చే పని లేకుండా ఆటోల ద్వారా తరలిస్తున్నామని చెప్పారు. బూట్లు, సాక్సులు కొన్ని రావాల్సి ఉన్నాయని చెప్పారు. దుస్తుల కుట్టు కూలీ ఖర్చులు తల్లుల ఖాతాలకు జమ చేస్తున్నామని చెప్పారు.

చాట్ బాట్ హైఅలర్ట్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా ప్రజలు వివిధ కారణాలతో, వివిధ ప్రదేశాలలో పోగొట్టుకుంటున్న మొబైల్ ఫోన్లను గుర్తించి వారికి త్వరితగతిన అందించాలనే ఉద్దేశంతో

బుధవారం నుండి చాట్ బాట్ హైఅలర్ట్ సేవలను నగర సిపి కాంతి రాణా టాటా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ పోతే వెంటనే వాట్సప్ నెంబర్ 94406 27057కు హాయ్ అని మెసేజ్ పంపించాలని కోరారు. వెంటనే ఒక గూగుల్ పేజీ లింక్ రావడం జరుగుతుందన్నారు. అందులో మొబైల్ వివరాలను పొందుపరిస్తే నిఘా ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్లను గుర్తిస్తామన్నారు. కిడ్నాప్‌కు గురైనా, స్నాచింగ్ మొదలగు నేరాలు జరిగిన క్షణాలలో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడానికి హై అలర్ట్ యాప్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, ఎంఎస్ఎం టెక్నాలజీస్ ఎం.డి.మణికంఠ పాల్గొన్నారు.

మేట్టర్ ఎరా బైక్‌లపై ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేట్టర్ ఎరా మోటార్ బైక్‌లపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ శ్రీనివాసన్ ఒక ప్రకటనలో తెలిపారు. మొట్ట మొదటి ఎలక్ట్రిక్ గేర్డ్ మోటార్ బైక్ ఎరాను బుకింగ్ చేసుకునే వారి కోసం ఈ ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఎరా డీలర్‌షిప్‌ల్లో రూ. 999 ఫ్రీ ఉకింగ్స్‌తో బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఎలా డెలివరీలు సెప్టెంబర్ నుండి ప్రారంభమవుతాయని తెలిపారు. మేట్టర్ కంపెనీ వినియోగదారుల కోసం ఆఫర్లను ప్రారంభించినట్లు తెలిపారు.

కొనసాగిన వేసవి విజ్ఞాన శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ: సత్యనారాయణపురంలోని చిత్తరంజన్ గ్రేడ్-2 గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిభిరం 31వ రోజు బుధవారం కూడా కొనసాగింది. మొదటిగా విద్యార్థులచే పుస్తక పఠనం, నీతి కథలు చెప్పించుట జి.కే తదితర అంశాలపై శిక్షణా తరగతులు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పుస్తకాలు కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవాలన్నారు. చదువు భారంతో కాకుండా చదువు ఒక ఆటలా ఉండాలన్నా రు. విద్యార్థులు ఒక లక్ష్యం ఏర్పరుచుని చదివితే తాము అనుకున్నది సాధించి వారు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. గ్రంథాలయాధికారి పి.సంపత్‌కుమార్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఈ నెల 11న సమ్మర్ క్యాంప్ ముగింపు రోజున అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రికార్డు అసిస్టెంట్ కె.కృష్ణ ప్రణీత, రిసోర్స్ పర్సన్ బి.వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్డుకు అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్విమ్మర్లకు కృష్ణానదిలో స్విమ్మింగ్ చేసేందుకు వీలుగా అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి అవకాశం కల్పించాలని బుధవారం సీతానగరంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబును కలిసిన ఆక్వా డెవిల్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించినట్లు వైసీపీ రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాసకుమార్ తెలిపారు. అసోసియేషన్‌లో సుమారు రెండు వేల మంది సభ్యుల ఉన్నారని, నదికి వెళ్లివచ్చేందుకు వీలుగా అప్రోచ్ రోడ్డు అవకాశం కల్పించాలని వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరసరాజు, సహాయ కార్యదర్శి సుబ్బారావు, కర్రి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



వైభవంగా శ్రీవెంకటేశ్వరుని నగరోత్సవం

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక చిట్టినగర్లో వేంచేసి ఉన్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత గరుడాచల స్థిత శ్రీ వెంకటేశ్వరస్వామి పుష్కర బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం శ్రీవెంకటేశ్వరస్వామి నగరోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్థానిక చిట్టినగర్‌లోని దేవస్థానం నుంచి కోమల విలాస్ సెంటర్ వరకు జరిగిన నగరోత్సవంలో పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా యాత్రికులు 200 గ్రాములతో బంగారు శంఖమును తయారు చేయించి స్వామివారికి బహూకరించారు. శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మీ అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ తేదీ ఉదయం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు పొట్నూరి దుర్గాప్రసాద్, మజ్జి ఈశ్వరరావు, కామందుల నరసింహారావు, పిళ్లా విజయ్, పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి శ్రీనివాసరావు, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి ఉచిత పుస్తక వితరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 9 నుంచి 11 వరకు మూడు రోజుల పాటు ఉచిత పుస్తక వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు స్థానిక రామ్మోహన గ్రంథాలయం కమిటీ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ...ఈ అవకాశాన్ని విజయవాడ నగరంలోని విద్యార్థులు, పాఠకులు, పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉచిత పుస్తక వితరణలో ఆధ్యాత్మిక పుస్తకాలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, పిల్లల కథల పుస్తకాలు, నవలలు, వివిధ ప్రవేశ పరీక్షల పుస్తకాలు, వైద్యశాస్త్ర పుస్తకాలు, భాషా బోధన పుస్తకాలు, నిఘంటువులు, న్యాయశాస్త్ర , వాణిజ్య శాస్త్ర పుస్తకాలు లభిస్తాయన్నారు. విద్యార్థులు, నగర ప్రజలకు పుస్తక పఠనం పట్ల ఆసక్తి కల్గించాలనే ఉద్దేశ్యంతో రామ్మోహన గ్రంథాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఈ ఉచిత పుస్తక వితరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

దుర్గగుడిలో గణపతి హోమం

ప్రజాశక్తి-వన్‌టౌన్

దుర్గగుడిలో సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం చిన్న రాజగోపురం వద్ద ఉన్న లక్ష్మీ గణపతి స్వామి మందిరం వద్ద గణపతి స్వామికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు. దుర్గమ్మను ఎన్‌టిఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ పి. సంపత్ కుమార్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. దుర్గగుడికి అప్రైజెమెంట్ చేయగా వచ్చిన బంగారం 8.780 కిలోల బంగారాన్ని ఆలయ అధికారులు బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పగించారు.

గాంధీపార్క్ అభివృద్ధికి చర్యలు : వెలంపల్లి

ప్రజాశక్తి-వన్‌టౌన్: గాంధీపార్క్‌ను నూతన హంగులతో అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం స్థానిక 37వ డివిజన్‌లో ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ గాంధీజీ, సుందరమ్మ స్కూల్స్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రోడ్లు కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ మండేపూడి చటర్జీ, 53వ డివిజన్ కార్పొరేటర్ మహదేవ్ అప్పాజీ, జైన్ కార్పొరేషన్ చైర్మన్ మనోజ్ కొఠారి, దుర్గగుడి ధర్మకర్త బుద్దా రాంబాబు, సుంకర శివ ప్రసాద్, గ్రంధి రమేష్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్కును పరిశీలిస్తున్న వెలంపల్లి శ్రీనివాసరావు

26వ డివిజన్‌లో విష్ణు పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ

రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలోని 26వ డివిజన్ 28వ వార్డు సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. వైసీపీ డివిజన్ ఇంఛార్జి అంగిరేకుల నాగేశ్వరరావు గొల్లభామ, కోఆర్డినేటర్ కోలా నాగాంజనేయులుతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు సూచనలు చేశారు.

11న డ్రామా జూనియర్స్ సీజన్-6 ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

తెలుగు ప్రేక్షకులకు వినోదాన్ని అందించేకు జీ తెలుగు ఛానల్‌లో ఈనెల 11వ తేదీ నుండి సరికొత్త కార్యక్రమాలు డ్రామా జూనియర్స్ సీజన్-6 ప్రారంభమవుతుందని ఛానల్ ప్రతినిధి కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలే విడుదలై థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఫన్ అండ్ ఎమోషనల్ డ్రామా ఛార్జి 777ను ప్రీమియర్ కార్యక్రమంగా ఆదివారం అందిస్తున్నామని తెలిపారు. అలాగే చిన్నపిల్లలో టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు చూసే రియాలిటీ షో డ్రామా జూనియర్స్ సరికొత్త కార్యక్రమాన్ని ఈ ఆదివారం నుండి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎప్పటికపుడు సరికొత్త కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జీ తెలుగు ఛానల్ రానున్న కాలంలో మరిన్ని వినూత్న కార్యక్రమాలను నిర్వహించనుందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు వీడ్కోల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.